అంబేశ్వరఆయుర్వేదఫార్మసీ (రిజిష్టర్డు)
సర్వదాతురనాశనం
రక్తవృద్ధి బలము
చేకూరు
ఫలరసం
కలిగునటకు
హైదరాబాదు
మారుపేరు
జిల్లా
పరిణామశూలహరం
పరిణామశూలలవ
దివ్యౌషధము
250 సశాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd: No H: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 207

విజయవాడ, సోమవారం 1-11-1965 THE ANDHRA PATRIKA MORNING ** 4 పుటలు : 8 పైసలు

బృహత్ అమృతవటికాకషాయ
రక్తశుద్ధిచేసి, వాతవ్యాధులను పోగొట్టును.

కృష్ణాడెల్టాలో ఈ ఏడాది రెండవ పంట విస్తీర్ణం తగ్గింపు తప్పదు

కేంద్ర మంత్రి డాక్టర్ రావు ప్రకటన

కృష్ణలో తగినంతగా నీరు అందుబాటులో లేదని వివరణ

విజయవాడ, అక్టోబర్ 31 : కృష్ణలో నీరు తక్కువగా ఉన్న కారణంచేత ఈ సంవత్సరం కృష్ణా డెల్టాలో రెండవ పంటవేసే భూమి విస్తీర్ణం చాలా తక్కువగా ఉండవలసి వస్తుందని ఈ మధ్యాహ్నం యిక్కడ అతిథి గృహంలో డా॥ కె. ఎల్. రావు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ సంవత్సరం కృష్ణాడెల్టాకు నీరు పదలకుండా నాగార్జునసాగర్‌పై నీరు నిలవ చేయాలని మొదట్లో సంకల్పించామని, కాని నదిలో నీరుపారిక్కువగా ఉండటం చేత రోజుకు ఒక ఘనపుటడుగు నీరు వదలుతున్నాం అన్నారు.

ఈ సంవత్సరం ఒక్క ఆంధ్రరాష్ట్రంలో తప్ప మిగతా రాష్ట్రాలలోని నదులలో నీరు 60 శాతం తక్కువగా ఉందని, ఉన్ననీరు అవార ఉత్పత్తికి వీలైనంత ఎక్కువగా వినియోగపడే లక్ష్యాలు పరిశీలించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల అధికార వివరాలు తెప్పించామని ఆయన తెలియజేశారు.

తుంగభద్రనీరు ఆంధ్రకు సక్రమంగా చేయటం విషయమై, ప్రస్తుతానికి యిప్పటికే అవసరంగా చాలా తర్జనభర్జనలు వచ్చాయి. ప్రస్తుతం దానివిషయం మాట్లాడటం [illegible]

కొత్త ప్రాజెక్టులు

కొత్తగూడెం ప్రాజెక్టు పూర్తి సవరణ 1967 ఏప్రిల్‌కు పూర్తికాగలదని అశించామని. మొదట్లో అనగా మొదటి విడత 1966 మార్చికి రెండవది మరో వాలుగు నెలల్లో పూర్తి అవుతుంది. రెండవతరపూర్తి అయితే పుటికి 240 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదల మంత్రి డా. కె. ఎల్. రావు యిక్కడ విలేకరులకు ప్రకటించారు. మరో [illegible] వాల్గవదల పూర్తికాగలదని ఆయన ప్రకటించారు.

డా. రావు విగువనీలేరు, దిగువనీలేరు, పులిమేల, తదితర ప్రాజెక్టులను పరిశీలించి సమర్థరాత్రి యిక్కడకు వచ్చారు. వారివెంట చీఫ్ ఇంజనీరు శ్రీ చువన్నీకూడ పర్యటించి వచ్చారు.

ఆంధ్రలో విద్యుచ్ఛక్తి తక్కువగా పుండటంవల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఎక్కువ చేయాలని రాష్ట్రప్రభుత్వం అనేక పథకాలను మంజూరు చేసిందని, అయితే దురదృష్టవశాత్తు ఏదో ఒకటి అడ్డుపడుతున్నదన్నారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న పోరాటం వల్లనూ ఎగువనీలేరు, రామగుండం ప్రాజెక్టులకు ఉపయోగపడే పరికరాలు సమకూర్చవలసి వచ్చినవి. పాకిస్తాన్ వాటిని స్వాధీనం చేసుకున్నది. ఈ ప్రాజెక్టుల పరిస్థితిని సూక్ష్మంగా పరిశీలించి, వీలైనంత తొందరగా ప్రాజెక్టు పని పూర్తిచేయాలని కృషిచేస్తున్నాం అని ఆయన ప్రకటించారు.

కొత్తగూడెం ప్రాజెక్టుకు కావలసిన యంత్రాలు ఇంగ్లండ్ నుండి వస్తుంది. ఇంగ్లాండు [illegible] పనిచేసే ఉక్కు స్టీలుకు చేసుకోబడింది. [illegible] వల్ల ఉక్కుకేని కారణంగా ఆలస్యం కాకుండా ఉక్కు వాడకం మానేసి రియల్ పార్టులు కాంక్రీటుతోనే నిర్మాణం పూర్తి చేయాలని నిశ్చయించాం అని డాక్టర్ రావు వివరించారు. అయితే అనుకున్న ప్రకారం పూర్తి కావటానికి ఎంతో కృషి అవసరం. ప్రతి విత్యం పని యింతవరకు సాగింది కనిపెడుతూ ఉండాలి అన్నారు.

దిగువ నీలేరు ప్రాజెక్టు అత్యంత ప్రముఖం అయింది. సోవియట్ రష్యా ఈ ప్రాజెక్టులకు యంత్రాలు సప్లయి చేసేందుకు ముందుకువచ్చింది. రష్యా యంత్రసహాయంతో నిర్మాణం కాబోతుంది. కాబట్టి రష్యన్ నిపుణుడు కూడా నాతో ఈ పర్యటనలో పరిశీలన చేశాడు. రెండురోజులు పరిశీలన సాగించి దిగువ నీలేరుకు సంబంధించిన అంశాలన్నీ ఖరారు చేశాం అన్నారు. అయితే ఇందులో ఆవశ్యకమైన భూమి సమకూర్చుకోటం కష్టం కావచ్చు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకున్న ఆర్థిక సంపత్తుతంతా గాలించి ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోటానికి కృతనిశ్చయంతో ఉంది. అని ప్రకటించారు.

దిగువ నీలేరు ప్రాజెక్టు 1966 సంవత్సరం జూన్ నాటికి పూర్తి కాగలదన్నారు. అయితే యంత్రాలు పోయాయి. అయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభమవుతుందో చెప్పలేం

(మిగిలా 3 వ పేజీలో)

20 శాతం చిల్లర వ్యాపారం

సహకార రంగానికి అప్పగించాలని సిఫార్సు

బొంబాయి, అక్టోబరు 31 : వాలుగవ ప్రణాళిక మధ్యకాలానికి దేశంలో జరిగే చిల్లర వర్తకంలో కనీసం 20 శాతం సహకార సంస్థల పరంగా జరిగేట్లు చేయడానికి శాయశక్తులా కృషిచెయ్యాలని ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశం సూచించింది.

మూడురోజులపాటు కొనసాగనున్న ఈ సమావేశానికి ప్రణాళికాసంఘం సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు 29 వ తేదీన ప్రారంభోపన్యాసం జరిపారు.

ముఖ్యమైనచోట్ల గిడ్డంగులు, దుకాణాలు నడిపించటంలో వాడకందారుల సహకార సంస్థలకు తోడ్పడేందుకు ఆగు ఎనిమిదు పథకాలు కల్పించవలసిందిగా సమావేశం రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

మార్కెట్టులో ఆహారధాన్యాలు కొనుగోలు చెయ్యటంలో వాడకందారుల సహకార సంఘాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించి, కంట్రోల్డ్ సరుకులను పంపిణీ చేయటంలో సహకార సంస్థలకు ప్రైవేట్ సంస్థలకంటే ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా కేంద్రప్రభుత్వం సిఫార్సు చేసింది.

విద్రోహుల దాడిలో ఆంధ్ర పోలీసు మృతి

ఇంఫాల్, అక్టోబర్ 31 : ఇంఫాల్—నోలే రోడ్డులో ఒక సివిలియన్ బస్సును అడ్డగించి లక్షకులుగా వెడుతున్న ఏడుగురు సభ్యులతో కూడిన ఒక సాయుధ పోలీసుబృందంపై 30 మంది విద్రోహులు దొంగచాటుగా దాడి చేయడంతో ఒక సాయుధ పోలీసు మరణించాడు.

ఈ పోలీసుబృందం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసులకానికి చెందినది. విద్రోహులపై [illegible] పందిని నాయకరిచిన్నట్లు తెలుస్తున్నది.



ఆఫ్రేషియా మహాసభ వాయిదాకు జకార్తా ప్రతినిధి ప్రతిపాదన

అల్జీర్స్, అక్టోబర్ 31 : ఆఫ్రేషియా అధినాయక సభను జరపటానికి ఆగు విషయంపై 45 దేశాల ప్రతినిధులు నేడు ఉదయం అధికారిక సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశంలో సమావేశపై సన్నాహక సంఘం నివేదికపై చర్చ జరగవలసి వుంది. భారత్ సూచించినట్లు, సమీప భవిష్యత్తులో వాయిదా వేయాలని చైనా కోరుతున్న విషయాన్ని ఈ నివేదిక పేర్కొంటున్నది.

నేటి ఉదయం 1 గంట 40 నిముషాలకు సమావేశాలు జరిపిన అంతరాయం నేటిరాత్రి 10.30 గంటలకు తిరిగి సమావేశమై చర్చలు కొనసాగించాలని ప్రతినిధులు నిర్ణయం గైకొన్నారు.

ట్యునీషియా, మొరాక్కో, భారత్ సూచనను సమర్థించినట్లు తెలుస్తున్నది.

భారత్ సూచనకు అనుగుణంగా ఆ నివేదికపై చర్చను సమావేశం నిలిపివేయటంలో, అసలు ఈ సమావేశంలోని నిర్ణయాలు గైకొనటంలో అనుసరించవలసిన పద్ధతులపై తర్జనభర్జనలు జరిగి సమాలోచనంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

వోటింగ్ "పీటో"లను తాకు లేకుండా లక్షిక సంఖ్యాకులకు అంగీకారయోగ్యమైన నిర్ణయాలను గైకొనాలని పెక్కురు సూచించారు. బాండుంగ్ సభలో [illegible]

భారత్ సర్వసత్తాక ప్రతిపత్తితో చెలగాటం తగదు

పాక్ కు ప్రధాని హెచ్చరిక: యాపచ్చుకితో ప్రతి అంగుళం మేరను పరిరక్షిస్తామని హామీ

కలకత్తా, అక్టోబరు 31 : మన భూభాగంలో ప్రతి అంగుళం మనకు చాల ప్రియమైందని, దానిని పరిరక్షించుకోనేందుకు మనం శాయశక్తులా పోరాడగలమని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడి [illegible] "బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్"లో ఏర్పాటైన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ మన సార్వభౌమాధికారత్వంలో తాను చెలగాటమాడబాలదన్న విషయం పాకిస్తాన్ అవగాహన చేసుకోవాలని, హెచ్చరికలు బడులు చెప్పి అయుధాలకు అయుధాలతో సమాధానం మిస్తామని స్పష్టం చేశారు.

ప్రధాన మంత్రి 60 నిముషాలసేపు హిందీలో చేసిన ప్రసంగం మధ్యలో పలుమారు సభికుల హర్షధ్వనులు మిన్నుముట్టినవి.

ఆయన భారత్—పాకిస్తాన్ సంఘర్షణను గురించి ప్రస్తావించి, స్వశక్తిపై ఆధారపడి రక్షణ సమస్యలను కొనసాగించవలసిన అవసరతను గురించి పేర్కొన్నారు.

ప్రస్తుత సంఘర్షణనుంచి ఉద్భవించిన మూడవ భారతం జమ్ము, కాశ్మీర్ రాష్ట్ర విషయంలో తన వైఖరికి, తన సూత్రాలకు కట్టుబడి వుండడానికి నిర్ణయించుకున్నదని ఈ వైఖరిని భద్రతా మండలి అవగాహన చేసుకోవాలని కోరారు.

యుద్ధ విరమణ స్థిరీకరణసాధించి, సేనలు ఉపసంహరింపబడేటట్టు చేయటం భద్రతా మండలి ప్రథమ చర్య కావాలని, ఈ రెండు పరతులు నెరవేరినదే, సమస్య రాజకీయ అంశాన్ని చేపట్టడానికి వీలులేదని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలవలెనే జమ్ము, కాశ్మీర్ కూడా దేశంలో అంతర్భాగమని భారత్‌యిది వరకే స్పష్టం చేసిందని దీనివల్ల రాజకీయ ప్రతిపత్తి సుస్పష్టం కాగలదని, దానిని అగౌరవ చేసుకొన్నట్టయితే పరిష్కార సాధన కష్టం కాబోదని అయన చెప్పారు.

తన వైఖరి న్యాయబద్ధమైనదేనని భావిస్తే విశ్వసిస్తున్నదని, తన వైఖరిలో ఎట్టిటికీ మార్పు వుండరాదని శ్రీ శాస్త్రి అన్నారు.

"భద్రతామండలి మన వైఖరిని ప్రేమించాలి. తీవ్రంగా చర్చలు జరిపిన తర్వాతనే అక్కడ్రాజ్యసమితిలో భారత్ తన నిర్ణయం ప్రకటించింది. ఈ వైఖరి భారత్ విధానాని సుస్పష్టం చేస్తుంది. అందువల్ల భద్రతా మండలి తీవ్ర చిత్తశుద్ధితో, చిత్తశుద్ధితో ఈ సమస్యను పరిశీలించాలి" అన్నారాయన.

యుద్ధ విరమణ, సేనల ఉప సంహరణ సమస్య గురించి చర్చించేందుకై భద్రతా మండలి మళ్లీ రెండు, మూడు రోజులలో సమావేశమవుతోంది, ఈ సమస్యపై ఏకాభిప్రాయం సాధించాలని, మండలి యత్నిస్తున్నదని శ్రీ శాస్త్రి చెప్పారు.

యుద్ధ విరమణ, సేనల ఉపసంహరణ మొదట చర్చకు రావాలని, యుద్ధ విరమణ స్థిరత్వం పొంది సేనల ఉపసంహరణ జరిగి లేదే కాని ఇతర సమస్యను గురించి పరిశీలించడం సాధ్యంకాదని, రాజకీయ సమస్యను యుద్ధ విరమణ, సేనల ఉప సంహరణకు ముడిపెట్టడం ఎంతమాత్రం సక్రమం కాదని ఆయన అన్నారు.

భారత్ వైఖరి సుస్పష్టంవని, జమ్ము, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, దానిని భారత్‌నుంచి వేరుచేయడం ఎన్నటికీ సాధ్యం కాదని ఆయన చెప్పారు. భారత్ ఎప్పుడూ కూడా చర్చలకు సిద్ధంగానే వుందని, చర్చలక్కరలేదని అనటం ఎప్పుడూ ప్రశ్నించలేదని ఆయన అన్నారు.

భారత్ ఆసియాలో ప్రజా స్వామ్యానికి ప్రతీక అని, భారత్ పెద్దదేశం కనుక, కొంత భాగం వదులుకోవాలన్న వైఖరి దానికి సమ్మతం కాదని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి వీలో విశ్వ స్వాగత మిచ్చేందుకై నేటి మధ్యాహ్నం బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్ వద్దకు కనీసం 20 లక్షల మంది చేరారు. ఉత్తరాన రాజఘాట్ వరకు దక్షిణ వైపున విక్టోరియా మెమోరియల్ హాల్‌వరకు, తూర్పువైపారంగీ రోడ్ వరకు అన్ని వైపుల జన సందోహం క్రిక్కిరిసి వున్నారు.

వ్యర్థీయ నెహ్రూతోపాటు సోవియట్ నాయకులు శ్రీ కృష్ణేవ్, శ్రీ బుల్గానిన్ 1955 లో ఇక్కడకు వచ్చిన తర్వాత మళ్లీ నేటివరకు ఈ మైదానంలో అంతటెద్ద గుంపు నేరలేదని విశ్వసించబడుతున్నది. భారత్—పాకిస్తాన్ సంఘర్షణ తర్వాత శ్రీశాస్త్రి కలకత్తా రావడం ఇదే ప్రథమం.

గ్రామీణ ప్రజలకు వైద్యసదుపాయాలు

రాష్ట్రపతి ఉద్బోధ

కాన్పూరు, అక్టోబర్ 31 : దేశంలో గ్రామీణ జనాభాకు ఇప్పుడు లభిస్తున్న దానికంటే అధికంగా వైద్యసదుపాయం అందవలసి వుందని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ చెప్పారు.

గ్రామీణ జనాభా— శ్రేయస్సుపట్ల అధిక శ్రద్ధ చూపడం సంక్షేమ కార్యకలాపాలు నిర్వహించే సంస్థల విధి అని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఉత్తరప్రదేశ్ మంత్రుల సంక్షేమ సంఘం వారోత్సవాలు ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా అన్నారు.

చిత్తరంజన్‌దాస్ స్మారక ప్రత్యేక తపాలాబిళ్ళ

న్యూఢిల్లీ, అక్టోబరు 31: దేశబంధు చిత్తరంజన్‌దాస్ 95 వ జయంతి సందర్భంగా తపాలా శాఖవారు నవంబర్ 16 తేదీన 15 నయాపైసల ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రదేశాలలో ముద్రించిన తపాలా కార్యాలయాలలో నిర్ణీత తపాలా కార్యాలయాలలో నిర్ణీత తపాలా బిళ్లలు లభిస్తాయి.

తుంగభద్ర నీరు లభించక పోవడం శోచనీయం - బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

[స్వకీయ విలేఖరి] కర్నూలు, అక్టోబరు 31 : అధికాహారోత్పత్తికి అవసరమయిన నీరు ఆయా ప్రాంతాలకు లభించక పోవటం యీఆత్యవసర పరిస్థితిలో దేశానికి విషాదకరమయిన విషయమని ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

కృష్ణాజిల్లా ప్రాంతాలకు రెండవ పంటకై తుంగభద్ర నీరుసరఫరాచేసే విషయమై ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రస్తావించి కొంత నీటిని పెన్నూరు వినియోగించుకోనవచ్చని దీనికి ఎవరికి అభ్యంతరంలేదని అయితే ఏదో కొన్ని ఊహాగానాల వలన ప్రయోజనము లేదనీ అన్నారు.

ఈ ఉదయం కర్నూల్ బిల్లా పరిషత్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ గందుకు పడటం ఇప్పుడు తరచుగా జరుగుతున్నదని అన్నారు. తుంగభద్ర దిగువ కాల్వ ఆయకట్టు భూమికి సరిగా నీరు అందటంలేదు. ఈ ఆయకట్టు నీరుపని ఇప్పటికి 10 సంవత్సరాలయినా దీని ప్రయోజనం లేకపోయింది.

ప్రభుత్వంలోనివారు ఈ విషయంలో తగిన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకోకపోటం, అనవసరమయిన జాగు ఇందుకు కారణం. ప్రభుత్వ పరిపాలనలో పరిణతి లోపం అలస్యాలు జరుగుతున్నాయి. ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా ప్రభుత్వంలోనివారు నిబంధనావళికి వ్యాఖ్యానాలు చెప్పి సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. కర్నూలు జిల్లాలోని ఆలూరు, పత్తికొండ, దోన్, మార్కాపురం తాలూకాలవంటివాటిలో తప్పితే రాష్ట్రం మొత్తమ్మీద పంటల పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యంగా రెండు బాధ్యతలను నిర్వహించవలసి వస్తోంది. రాష్ట్రంలోని ప్రజలకు కావలసిన ఆహారధాన్యాలను సరఫరా చేస్తూనే ఇరుపొరుగు రాష్ట్రాలకు సైతం ఆంధ్ర ప్రభుత్వము ధాన్యాన్ని సరఫరా చేయవలసి వస్తున్నది. అందుచే రాష్ట్రంలో ధాన్యం పండు చేయటం, దొంగ రవాణా అరికట్టటం అతి ముఖ్యం. పరి అయిన పంపిణీ విధానాన్ని అమలుచేయటంగూడ ముఖ్యమేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపరచటానికై ఆయా అధికారుల సమావేశం ఒకటి హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాటుచేయబడింది. ముఖ్యమంత్రి అన్నారు. పచ్చి సంవత్సరానికి ప్రణాళికా పథకాలకు తుదిరూపం ఇవ్వటానికి తాము నవంబర్ 15న ఢిల్లీకి వెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

రాగల సంవత్సరానికి తాత్కాలికంగా 70 కోట్ల రూపాయలను ప్రణాళిక క్రింద ఖర్చుచేయాలని నిశ్చయించారు. పరిపాలనలో పొదుపుకై ఎన్నో చర్యలు గైకొనబడుతున్నవి. మద్యపాన నిషేధ శాఖను పునర్వ్యవస్థీకరించటంవలన 20 లక్షల రూపాయలు ఆదా అయింది. రాష్ట్రంలో జిల్లా ప్రణాళికాధికారులను రద్దుచేసి వారిని రెవిన్యూశాఖలో కలిపివేస్తున్నారు. తమ భవన నిర్మాణాల కార్యక్రమాలను వాయిదా వేసుకొనమని పంచాయితీ సమితులకు, పంచాయితులకు ప్రభుత్వం సలహా ఇచ్చింది. పంచాయితీ సమితులు, పంచాయితీలుకాయగూరల పెంపకాన్ని, చేపల పెంపకాన్ని ఎక్కువచేయాలిఅని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అధికోత్పత్తి పథకం కింద 30 లక్షల ఎకరాలు సాగు

న్యూఢిల్లీ, అక్టోబరు 31 : అత్యావసర ఆహారోత్పత్తి కార్యక్రమంక్రింద యిప్పటి రాబీ పంటకై అదనంగా 30 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చారు.

ప్రత్యేకంగా కొన్ని బ్లాకులోపల ఇతర ప్రదేశాలలోను వ్యవసాయ పరికరాలు అరువు ఇచ్చే పథకాల అమలుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

రాష్ట్రాలలో అత్యవసర ఆహారోత్పత్తికార్యక్రమం అత్యంత సంతృప్తికరంగా నిర్వహించబడుతున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ ద్వారా తెలుస్తున్నది. ఈ కార్యక్రమానికి అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతున్నది.

సాధ్యమైనంత ఎక్కువగా పప్పు ఆకు ఎరువులనే వాడవలసిందిగా కేంద్రం రాష్ట్రాలకు సలహా యిచ్చింది. 1966—67 సంవత్సరానికి తయారు చేసే ప్రణాళిక పథకాలలో తమకు అందుబాటులో గల వ్యవసాయ సాధనాలను దృష్టితో పుంచుకొనే అధికోత్పత్తికి లభిక ప్రాధాన్యత ఇవ్వవలసిందని కూడ కేంద్రం రాష్ట్రాలకు సలహా యిచ్చింది.

చైనా బ్యాంకు బ్రాంచీలరద్దువై పెకింగ్ ఆరోపణ: ఢిల్లీ తిరస్కారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : చైనా బ్యాంకు బొంబాయి, కలకత్తా బ్రాంచీలను 1962 డిశెంబరులో బలవంతంగా స్వాధీనపరచుకొని, వాటి ఆస్తులను హస్తగతం చేసికొని, తిరిగి వాటిని ఇవ్వడానికి నిరాకరించినట్లు భారత ప్రభుత్వంపై చైనా చేసిన ఆరోపణను భారత దేశం త్రోసిపుచ్చింది.

చైనా రాయబారికి భారత ప్రభుత్వం మొన్న అందజేసిన లేఖలో పై విషయం పేర్కొన్నారు.

చైనా బ్యాంకు రద్దును సంబంధించిన కార్యక్రమం పూర్తి అయిన తర్వాత తగిన సమయంలో మాత్రమే దీని వ్యవహారాలపూర్తి పరిష్కారం విషయం పరిశీలించడం జరుగుతుందని కూడా యీ లేఖలో భారత ప్రభుత్వం తెలియజేసింది.

గత సెప్టెంబరు 14 వ తేదీన చైనా పంపిన లేఖకు జవాబుగా భారత దేశం యీ లేఖ వ్రాసింది.

భారత దేశంలో అమలులో ఉన్న న్యాయ శాస్త్రం ప్రకారం యీ బ్రాంచీలను రద్దు చేయడం జరిగిందనీ, ఈ విషయంలో రాజకీయ హింస అనేది లేదని 1962 డిశెంబరు 28 వ తేదీనే చైనాకు భారతదేశం తెలియజేసిందని యీ లేఖలో పేర్కొన్నారు. చైనా ప్రభుత్వం సరిగా గ్రహించేందుకు వీలుగా భారత ప్రభుత్వం తమ దేశంలోని న్యాయనిర్వహణ విధానానికి సంబంధించిన కొన్ని ప్రధానాంశాలను 1963 జనవరి 24 వ తేదీన అందజేసింది. ప్రభుత్వ కార్యనిర్వహణ శాఖతో సంబంధం లేకుండా న్యాయనిర్వహణశాఖ వ్యవహరిస్తుందని, చైనా బ్యాంకు రెండు బ్రాంచీలను రద్దు చేస్తూ లిక్విడేటర్లను కలకత్తా హైకోర్టు నియమించి యీ వ్యవహారాలను చూస్తున్నదని, ఈ విషయాలన్నీ తెలిసే చైనా అకారణంగా యీ సమస్యను ఎత్తుతున్నదని భారత దేశం తన లేఖలో వివరించింది. ఇలా చేయడం తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసికొనేందుకు ప్రయత్నించడమేనని చైనాను హెచ్చరించింది.

చైనా బ్యాంకు బ్రాంచీల రద్దు నేరమంగా జరిగినా చైనా వాటి స్వార్థ ప్రయోజనం కోసం యిదార్థానికి వక్రభాష్యం చెప్పుతున్నారని కూడా పేర్కొన్నారు.

[illegible] యిద్దరున్నట్టులమైన [illegible]

జాడ్యాలు—వీటి నిర్మూలనకు [illegible] తీసుకోవడానికి మార్గం ఇదే.

[illegible] రాష్ట్రంలో జగడాన్ని ఎల్లవేళల [illegible] ప్రస్తుతిగలిని పెంపొందుతున్న జాతీయ [illegible] పలుచుపుతున్న జోరు అది— [illegible] ప్రయత్నం. పరుల భూభాగాలను [illegible] సహృదయతను, [illegible] తుల

సభలో తర్జన భర్జనలు

అల్జీర్స్, అక్టోబర్ 31 : ఆఫ్రికా అల్జీర్స్ సమావేశంలో పాల్గొనే అవకాశం యివ్వాలని భారత్ చేసిన ప్రతిపాదనపై పూర్తి చర్చ జరుగుతూ ఉండాలా అడ్డుపడి, కనీసం రాత్రాలికంగానైనా చర్చను నిలుపు చేసిందని, ఏ. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

భారత్ ప్రతిపాదనను మంగోలియా తూలనాడింది.

ఇప్పుడు యి క్కడ జరుగుతున్న ఆఫ్రో — ఆసియా దేశాల విదేశాంగ మంత్రులుభోజనం, 5 వ తేదీన జరిగే అధినాయక సమావేశంలోను కూడా పాలియట్ యూనియన్‌కు పాల్గొనే అవకాశం కల్పించాలని భారత్ ప్రతిపాదించినట్లు సమావేశ ప్రాంగణంలో విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

పాలెస్తీనా, సింగపూర్‌లకు కూడా అవ

(మిగిలా 2 వ పేజీలో)

ఆంధ్రపత్రిక
స్వర్ణోత్సవ సంచిక
గ్రంథాలయ ప్రతి
--o--
మీ గ్రంథాలయములందు తప్పక ఉండవలసినది.
కొన్ని కాపీలు మాత్రమే గలవు. వెంటనే యీ క్రింద చిరునామాకు వ్రాసి దక్కించుకొనండి.
కాపీ వెల రు. 7-50 : : పోస్టేజి రు. [illegible]
7, పంబుకుల్ల వీధి, మద్రాసు—1

విశాఖపట్నం మున్సిపాలిటి

నోటీసు

Ref. తేది 22-9-65 గల టెండరు నోటీసు

పైన తెలిపిన 22.9.65 గల టెండరు నోటీసుతాలూకు, టెండరు దాఖలుచేసి పొందుటకై దఖ్ఖు చెల్లించిన టెండరు 2.11.65 తేది సరఫరాకు, టెండరు దరఖాస్తులు, టెండర్లు అందుకొనుట తేదీని 10—11—65 తేదీవరకున్ను పొడిగించడమైనది.

మునిసిపల్ ఇంజనీరు. విశాఖపట్నం.

భారత ప్రభుత్వము

ఆహారవ్యవసాయమంత్రిత్వశాఖ

(ఆహార భాగము)

టెండరు నోటీసు

కాకినాడ పోర్టునందు 3—12—65తేదీ సుండిగాని లేక ప్రభుత్వమువారుచే తరువాత నిర్ణయింపబడు తేదీనండిగాని, రెండేండ్ల కాలమువరకు క్లీయరెన్సు మరియు స్టీవేడ కంట్రాక్టర్లను నియమించుటకై ది రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజియన్, 123, మౌంట్‌రోడ్, మద్రాసు—6 వారు 16—11—65 తేదీన సా. 4 గం. వరకుసీలు వేసిన టెండర్లు దాఖలు చేయగోరుచున్నారు. పనియొక్క ఎస్టిమేటు విలువ: నాలుగు లక్షల ముప్పదిరెండువేల రూపాయలు. టెండరుఫారం వెల రు. 15 —. టెండర్లు 17—11—65తేదీన ఉదయం 11 గంటలకు రీజినల్ డైరెక్టర్ (ఫుడ్), 123, మౌంట్ రోడ్, మద్రాస్—6 వారి ఆఫీసునందు తెరవబడును. ఇతర వివరములకు 30—10—65 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

డిగ్రీలు, డిప్లమాలు, పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాలు మొదలైనవాటిని ప్రదానంచేసే స్వాతకోత్సవం 1965 డిసెంబర్ 11వ తేదీ శనివారము సాయంకాలము 5 గంటలకు వాల్తేరులోని విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగుతుంది. తమ డిగ్రీలను, లేదా డిప్లమాలను, లేదా పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాలను స్వయంగా హాజరుకావడం ద్వారా గాని, లేదా పరోక్షంలోగాని తీసుకొనదలచిన అభ్యర్థులు, నిర్ణీత దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి రుసుముకు చెందిన చలానాతోపాటు 1965 నవంబర్ 20వ తేదీనాటికి గాని, అంతకు ముందుగా గాని రిజిస్ట్రారు వారికి అందునట్లుగా పంపవలెను.

1965 నవంబర్ 20వ తేది తర్వాత అందే దరఖాస్తులు స్వీకరించబడవు. అందువేత వ్యవహారికి ముందుగనే దరఖాస్తులను పంపవలసినదిగా అభ్యర్థులకు [illegible] అనువేయబడిన దర[illegible]ంగా [illegible]

[illegible]ధ్రులు (జిల్లా)

[illegible]ంధ్ర విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్ రోడ్డు మండిదర్లు కోరబడుచున్నవి

నెం. AA1/4376/65

చిట్ టెండరు నోటీసు నెం. 1

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో "విద్యార్థి గృహం నిర్మించడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్టరు కాబడిన 'A' క్లాసు కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడినవి. 20.11.65 తేదీ సాయంకాలము 4 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు తెరవబడు తేదీ సాయంకాలము గం. 4—00 వరకు తీసుకొనబడును. పనికి సంబంధించిన స్పెసిఫికేషన్స్ [illegible] వరకు తెలుపబడును. [illegible] (విజయవాడ) రిజిస్ట్రారు

(2) టెండరు ఫారములు వగైరాలు ఆఫీసు పనివేళలో తెప్పించుకొనవచ్చును.

(3) 18—11—65 తేదీ సాయంకాలము గం. [illegible] స్పెసిఫికేషన్లు ఉచితముగా [illegible] టెండరుఫారముయొక్క ధరగల నుదటగా [illegible] 100 రూపాయలు చొప్పున [illegible] విశ్వవిద్యాలయం, [illegible] మరియు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి [illegible] లోపాటు పంపాలి.

(Other Remittances)" వాల్తేరు, 21—10—65 } పి వి వి శేషగిరి. రిజిస్ట్రార్.

26—10—65 [illegible]

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ (పరిపాలన) శాఖ

కమిషనర్ వారి కార్యాలయము, హైదరాబాద్-29.

నోటీసు దరఖాస్తు నెం. MA. 54/65 C3 తేది 17-10-65

1951, మద్రాసు హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ 19 వ చట్టంలోని 29 (1) సెక్షన్‌లోగల నిబంధన క్రింద నోటీసు:

"నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, నెల్లూరు పట్టణం సరిహద్దులోగల శ్రీ అంజనేయస్వామి దేవాలయానికి సంబంధించిన నిర్జీవస్థిరాస్తులను [illegible] నెల్లూరు పట్టణంలో గల 6 ఎకరాల 31 సెంట్ల భూమిని, పై చట్టంలోని 29 (1) సెక్షన్ క్రింద బహిరంగ వేలంద్వారా విక్రయించడానికి అనుమతియివలసిందిగా దరఖాస్తు చేస్తున్నారు. ఈ ఆస్తి వివరాలను క్రింద జరపనున్న షెడ్యూలులో పొందుపరచడం జరిగింది. అందువల్ల ఈ ప్రతిపాదనపై ఏవైనా అభ్యంతరాలను లేదా సూచనలను తెలియజేయదలచుకొన్నవారు వ్రాతపూర్వకంగా 25—11—65 నాటికిగాని, అంతకు ముందుగాగా తెలియజేయవచ్చునని ఇందుమూలంగా తెలియ జేయబడినది.

పై విషయాన్ని గురించి 25—11—65 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని కమిషనర్ వారి కార్యాలయంలో పబ్లిక్ విచారణ జరుపబడును.

షెడ్యూలు

(ఎ) జిల్లా పేరు చెప్పదలచుకొన్న ఆస్తి స్థానానికి పై చట్టంలోని 29 (1) సెక్షన్ క్రింద 6 ఎకరాల 31 సెంట్ల భూమిని బహిరంగ వేలము ద్వారా విక్రయం.

(బి) జిల్లా పేరు చెప్పదలచుకొన్న ఆస్తి పూర్తి వివరాలు: ఆ ఆస్తి నెల్లూరు పట్టణంలోగల మునిసిపల్ పరిధిలోగాని పున్నట్లయితే, సర్వే నెంబరు, ఆస్తి పరిమాణం, వార్డు నెంబరు, డోర్ నెంబరు వుండవలె.

గ్రామం లేదా పట్టణం	ఎస్టేట్ నెంబరు	పరిమాణం ఎ.సెంట్లలో	హద్దులు
1. నెల్లూరు	1576/576—125(బిట్ నెం1)	0. 16	తూర్పున శ్రీ రంగారెడ్డికి చెందిన ప్లిట్, పడ్చిదాన మామిడి తోట.
2. డిటో	1576/384	2. 73	దక్షిణాన శ్రీ పి. సుబ్బరామిరెడ్డి
3. డిటో	1576/385	3. 42	భూమి, ఉత్తరాన శ్రీ ఎస్. పిచ్చిరెడ్డి అండ్ సోదరుల భూమి
మొత్తం		6. 31	

అమ్మిన సర్వంలో ధర రూ. 60000 [illegible] వస్తుంది.

(సం, జి. నారాయణ చెట్టి, కలెక్టర్.

Printed by S[illegible]

గవర్నమెంట్

జనరల్ హాస్పిటల్, గుంటూరు

నోటీసు కేషన్

గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నందు 15—11—1965 నుండి ప్రారంభమయ్యే "X-రే టెక్నీషియన్ సర్టిఫికేట్" పరీక్షకు అభ్యర్థులకు 6 మాసములు.

విద్యార్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైనది, పూర్తిచేసిన రెగ్యులర్ సైన్సు కోర్సు. సైన్సు సబ్జెక్టులన్నిటిలోగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

వయస్సు: కనిష్ట ప్రవేశవయస్సు నాలుగేండ్లు 16 సంవత్సరములకు తక్కువగాని, 24 సంవత్సరములకు మించరాదు.

దరఖాస్తులతో, సివిల్ అసిస్టెంట్ సర్జన్ రాయబడిన గవర్నమెంట్ మెడికల్ ఆఫీసరు నుండి పొందిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జతపరచవలెను. మరియు 50 నయా పైసలు "X XIII Medical(J) Miscellaneous" లోపల ఖజానాలో చెల్లించి చలానా మూలముగా పొందిన చలానాను మూడు పెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరు వారికి దాఖలు చేయవలెను. దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 5—11—1965. స్టైపెండ్లు గాని అలవెన్సులుగాని అనుమతింపబడవు.

సెలెక్టుకాబడిన అభ్యర్థులు, శిక్షణ పూర్తి అయిన తర్వాత 3 సంవత్సరములు సివిల్‌లోగాని, మిలిటరీలోగాని గవర్నమెంటు సర్వీసుచేయుటకు బాండు వ్రాసియివ్వవలెను.

డా॥ కె. కోదండరామయ్య, M.D.

సూపరింటెండెంట్,

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్.

జిల్లాపరిషత్ ఆఫీసు, శ్రీకాకుళం

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు యాజమాన్యములో గుమ్మలక్ష్మీపురం మరియు పెంజెరు ఇల్లలోనున్న జిల్లా పరిషత్ హాస్టలులకు 1965—66 సం. నకు కావలసిన ఆహార పదార్థములు సప్లయి చేయుటకుగాను, సీలు వేసిన టెండర్లు తే 15—11—65 ది మధ్యాహ్నం 3 గం. లోగా శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసునకు చేరునట్లు పంపుట వలెను. తే 15—11—65 ది మధ్యాహ్నం 4 గం.లకు జిల్లా పరిషత్ కార్యదర్శిచేగాని, వారిచే అనుమతి పొందిన ఆఫీసరువారిచే గాని టెండర్లు ఎవరైన హాజరైనవారి సమక్షమున తెరువబడును. టెండరు ఫారం, షరతులు తదితర వివరములు జిల్లాపరిషత్ కార్యదర్శిగార్కి మనియార్డరుద్వారాగాని లేదా చలానా ద్వారా గాని రూ 5/-లు చెల్లించి పొందవచ్చును. చలానాద్వారా చెల్లించిన రూ. 5 —లు జిల్లా పరిషత్ జనరల్ ఫండునుక్రింద చెల్లించబడెను.

కార్యదర్శి,

జిల్లా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం.

గవర్నమెంట్

జనరల్ హాస్పిటల్, గుంటూరు.

నోటీసు కేషన్

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరులో తేది 15—11—65 నుండి ప్రారంభం కానున్న "సర్టిఫికేట్ రేడియోలాజిస్ట్ అసిస్టెంట్స్ కోర్సులో" చేరుటకు తేది 5—11—65 సాయంత్రం 5 గంటల వరకు గుంటూరు, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప మరియు నెల్లూరు జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ 9 మాసములు ఉండును.

మెరిట్ స్థానముల సంఖ్య: 9

(ఫ్రీ సీట్: 8; సర్టిఫి: 1) అభ్యర్థులు ఇంటర్ మీడియేట్ పరీక్ష లేక పి. యు. సి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బైయోలజీ లేక మాథమాటిక్స్ లేదా సబ్జెక్టులతో ప్యాసై యుండవలెను. అభ్యర్థులు 15—11—65 తేదినాటికి 16 సంవత్సరములకు తక్కువగాను, 25 సంవత్సరములకు మించరాదు.

స్వంత లక్షణం నం. 25 పైనను స్టాంపులు అంటించిన "X" అనే పదమును జతపరచి, ప్రత్యేక అభ్యర్థులతో పూర్తి వివరములు గల ప్రిన్సిపాల్ సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, గుంటూరు వారి నుండి పొందవచ్చును.

డా॥ కె. కోదండరామయ్య, M.D.

సూపరింటెండెంట్,

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషన్ నెం: స్క్రాప్/ ఎస్ 1965—1966

సూపరింటెండింగు ఇంజనీరు/టి.ఎల్.సి./కడప వారు— అల్యూమినియం కండక్టర్ స్క్రాప్‌ను మరియు జి. ఇ. వైర్ స్క్రాపును, [illegible] సెంట్రల్ స్టోర్సుయార్డు ఖరీదుకు [illegible], యొక్కటిని పోటీచేసిన వారినుండి సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

అమ్మకపు షరతులు మరియు నిబంధనలతో గల స్పెసిఫికేషన్ వివరములు రూపీలు యాభై క్రింది సంబంధిత డిపోఆఫీసునుండి రు 5-10 (అమ్మకపుపన్నుతోసహా చార్జి) లోబడుగా లేక పనియార్డరుగా చీఫ్ అకౌంటెంటు, టి. ఎల్. సి. కడప వారికి చెల్లించి పొందవచ్చును. పరిపాటిగా టెండరు ఫారములకు డబ్బుచెల్లించినగా, అంగీకరించబడదు. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 27.11.65 మధ్యాహ్నము 3—00 గంటలు.

జే కృష్ణాచార్,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

టి. ఎల్. సి.; Tralicon; పోస్ట్: 21; 225

భారత ప్రభుత్వము

ఆహారవ్యవసాయమంత్రిత్వశాఖ

(ఆహార విభాగము)

టెండరు నోటీసు

నాగపట్నము పోర్టునందు 10.12.65 తేదీనుండి గాని లేక ప్రభుత్వమువారిచే తరువాత నిర్ణయింపబడు తేదీనుండిగాని, రెండు యేండ్ల కాలము పరకు క్లియరెన్సు మరియు స్టీవేడి కంట్రాక్టర్లను నియమించుటకై ది రీజనల్ డైరెక్టర్(ఫుడ్), సదరన్ రీజియన్, 123, మౌంట్‌రోడ్, మద్రాసు—6 వారు 17.11.65 తేదీన సా. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేయకోరుచున్నారు: పనియొక్క ఎస్టిమేటు విలువ: ఎనిమిది లక్షలా తొంభై అయిదు వేలరూపాయలు. టెండరు ఫారము వెల రు. 15/—. టెండర్లు 18.11.65 తేదీన ఉదయం 11 గంటలకు రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), 123, మౌంట్‌రోడ్, మద్రాసు—6వారిఆఫీసునందు తెరువబడును. ఇతరవివరములకు 30.10.65 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది.

క్రొత్త సంవత్సరంలో క్రొత్త దృష్టి అవసరం

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా తెన్నేటి సందేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 31:

నవంబరు 1 వ తేదీతో రాష్ట్రంలో క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతోంది గనుక క్రొత్త దృష్టి అలవరచుకుంటే ప్రజలకు శ్రేయోదాయకం అవుతుందని ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక సందేశంద్వారా సూచించారు

శ్రీ విశ్వనాథం తమ సందేశంలో ఇంతవరకూ పేర్కొన్నారు:

'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంరాష్ట్ర అభివృద్ధికొరకు కృషిచేయడంలేదు. ప్రజలూ కష్టపడుచున్నారు. ఎవరి కష్టం వారికి మిగులుతోంది. ఇందుకు దృష్టిలోపం కూడా తోడైతే, డబ్బు ఎంత ఖర్చుపెడినా ప్రజలందరికీ విస్తృతంగా ఉపయోగపడనిది కుదరదు. ప్రజారాజ్యానికి ఉపయోగపడిన పౌరుల్యానే పంచాయతీ సమితులు, పంచాయతీరాజ్యాలు చేస్తే ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం వారు చేసేస్తుంటారుగాని, అధ్యక్షులు సరి స్థితులలో పంచాయతీలు, సహకార సంస్థలు కేవలం ప్రభుత్వపార్టీని గట్టిపరచుకోడానికి జనికి పస్తున్నాయి. ప్రజలందరిని సమానంగా చూడడానికి అవకాశం కుదరడంలేదు. అధ్యక్షులైనా సరిపాలనా సంస్కరణల సంఘం వారు చెప్పే క్రొత్తసంస్కరణలు అమలుచేసి, ప్రజల ఉపయోగంకోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగిస్తే ఇంత చికాకు ఉండదు.

బల్లెటుబాట్లలో బావులు, తెరువులు, వైద్యశాలలు మొదలైనవి వెంటనే ఏర్పడి, ధనం వాటికోసమే వినియోగం కావాలి. ధనాభావం ఉన్నవాటికి మిగిలిన నిధులు కొంత కూర్చాలి. అప్పుడు ప్రజలు ఈ రాజ్యం మా కోసం నడిచిందని సంతుష్టిచెందుతారు. ఇప్పుడు పెట్టే డబ్బు ప్రభుత్వపక్షం వారిని ఎన్నికలలో బలపరిచిన "పెద్దచేతులలోకి పోతోంది. నాదారిగాఉన్నవాళ్ళు, నాదారిగాఉన్న గ్రామాలుఅలాగే చెసుకుబడి ఉండిపోతున్నాయి. తన్మధ్యతి మార్చిస్తేతప్ప లాభంలేదు. సవరుబరు 1 వ తేదీన క్రొత్త సంవత్సరం రాష్ట్రంలో ప్రారంభమవుతోంది గనుక కొత్త దృష్టి అలవరుచుకుంటే ప్రజలకు శ్రేయస్కరం అవుతుంది."

ప్రణాళికకు తోడ్పాటు

ప్రజలకు డా॥ చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 31: ప్రజలలో ప్రతివారు పొదుపు అలవరుచుకుని ప్రణాళికల అమలుకు ఆ ద్రవ్యాన్ని వినియోగిస్తే దేశానికి శ్రేయస్సు కలుగుతుందని ఆర్థికమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంగా ఇచ్చిన సందేశంలో చెప్పారు.

"ఆర్థికమంత్రి ఇంకా ఇలా చెప్పారు: "ఇప్పుడు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు కొన్ని విశ్వేంద్రీకరణజరిగి ఉన్నాయి. ప్రజలకు, ప్రభుత్వానికి కూడా కొన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నాయి. దేశంలో యుద్ధపరిస్థితి ప్రస్తుతం నిర్వర్తిపుంది. అందువల్ల బాగా పట్టుదలగా పనిచేస్తేతప్ప సమస్యలు పరిష్కారం కావు. పరిపాలనలో కొన్ని మార్పులు రావలసినదే. అంతకంటే ఎక్కువగా ఆర్థిక రంగంలో కొన్నిమార్పులు కలగాలి. ఇప్పుడు యదార్థాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యల మార్గంలో పోవాలి. ఇప్పుడు జాతీయాదాయంలో రెన్నరశాతం మాత్రమే దేశాభివృద్ధికి వినియోగం అవుతోంది. అది 18 శాతంకాకా పెరగాలి. పొదుపు చేసింది ప్రణాళికాభివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే పేదరాలు యత్నాలు తగ్గుతాయి. డబ్బు దుర్వినియోగం కాకుండా కట్టుదాటుబాటు పనుకోవాలి. బంగారంబాంబ్లు తీసుకోవడం బాలమంచిది. ఎవరికి వారు కొంత త్యాగం చేసి, సమిష్టిప్రయత్నానికి తోడ్పడితే సంఘం, సంఘంతోబాటు రాష్ట్రం బాగుపడతాయి."

రష్యాకు ఆహ్వానం

(1 వ పేజీ తరువాయి)

కాలం కల్పించాలని భారత్ ప్రతిపాదించినది. అయితే సోవియట్ యూనియన్‌కు యూ నారోసు, ముగ్గుమయ అనుకున్నట్లు జరిగితే అధినాయక సమావేశాలోదూ పాల్గొనే అవకాశం యివ్వాలన్న యూ సూచనపై విస్తృత సాయంకాలంవారా అనగా భారత్ కాలమానం ప్రకారం గతరాత్రి 1—30 గంటలదాకా వివేశాంగమంత్రులసభ ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదు.

ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన భారత్ ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా 1955 బాండుంగ్ సమావేశానంతరం రష్యావైఖరిలో యింతో మార్పు వచ్చినదని, యూ పది సంవత్సరాలలోను సోవియట్ యూనియన్, ఆఫ్రోఏషియా దేశాల విమోచనోద్యమంతో, దానికి సన్నిహిత మైన మద్దతునిస్తూ, కలిసి మెలిసి పోయినదని" వక్కాణించారు.

"అంతేగాక రష్యా ఉనికి యూ సమావేశానకు పక్కాని అందరుండలనను యివ్వగల"నని కూడా ఆయన పేర్కొన్నారు.

రష్యాకు భాగస్వామ్యం యివ్వబడ్డంతో యూ సమావేశంలో ఆసియా ప్రాతినిధ్యానికి ఒక పెద్ద వెలితి యేర్పడగలదని భారత్ పేర్కొన్నది.

శ్రీ ఝా యింకా యిలా అన్నారు:

"రష్యా ఆఫ్రికా—ఆసియా దేశాలకు అన్నివిధాల తన మైత్రిని, స్వాతంత్ర్య పోరాటంలో వారికి ప్రోత్సాహాన్ని యిచ్చింది.

"అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించేటి ఆఫ్రోఏషియన్ దేశాలకు సహాయ స్నేహాలను అందించినది. గత 11 సం.రాలలోను రష్యా వైఖరిలో యెన్నోమార్పులు వచ్చాయి."

ద్వితీయ బాండుంగ్ సమావేశంలో పలేసి మూకు అవ్వానం అవకాశం యివ్వాలని ప్రతిపాదిస్తూ, శ్రీ ఝా యిలా అన్నారు: "మలేసియా విదానాలతో కొందరు ఏకీభవించినా, లేకపోయినా అది ఆసియాలోని సంపూర్ణ స్వరాజ్య ప్రతిపత్తిగల రాజ్యమన్నమాట కాదన లేముకదా" అన్నారు.

"మలేసియా సమితి సభ్యురాలు. మండలిలో సభ్యురాలు. పైగా సమితికిచెందిన సమారు నూరుస్థానాలకు దేశాలు దానిని గుర్తించాయి."

ఉగాండా కోరినట్లు కార్యక్రమం నిలుపుదలు చర్చించడానికి ముందే రష్యా, పశ్చిమ జర్మనీయా, సింగపూర్‌ల ప్రవేశంపై నిర్ణయం తీసుకోబడాలని భారత ప్రతినిధి శ్రీ ఝా కోరారు.

భారత్ ప్రతిపాదనను పైజీరియా తన కేసిగా అభ్యంతరం లేదని తెలిపింది. అయితే, ఉగాండా మాత్రం దీనిపై యీ ప్రతిపాదన కన్నా ముందు, ఘానా ప్రతిపాదించిన వాయిదా నిర్ణయం చర్చించాలని పట్టుపడుతూవచ్చింది. స్థాయీసంఘంలో జరిగిన చర్చలో పైన పేర్కొన్న వాయిదా తీర్మానాన్ని ఘానా పెట్టింది. మొదట ఆ నివేదిక చర్చించాలని ఘానా అన్నది. బహుశా వాయిదాకై నివేదిక చేస్తున్నవారికి లోంచి వ్యవధిని యివ్వాలనే ఉగాండా భారత్ ప్రతిపాదనకు అడ్డుపుల్ల వేసినదని పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న అయిదున్నర్లకు సూరి వాయిదాను కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదు.

అయితే వాయిదాకోసం ప్రవేశం మీద పోట్లాడుతుండగతో బయటపడుతున్నట్లు అతి వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా, అల్జీరియా మరి ఇదే అంగమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో అల్జీరియాకు యూ సభ జరగాలనే యిన్ పున్నట్లు స్పష్టంగా చెప్పకేదని పేర్కొన్న ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రతినిధులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయాల చట్టం సవరణబిల్లు వాయిదా వేయాలి

రాష్ట్ర ప్రభుత్వానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 31:

విద్యా సంఘం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్న నివేదిక ప్రచురించబడేవరకూ విశ్వ విద్యాలయాల చట్టం సవరణ బిల్లు పరిశీలనను వాయిదా వేయాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం సెనేట్ నిన్న ఇక్కడి సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

సవరణ బిల్లును గూర్చి ప్రభుత్వానికి, దాని పరిశీలనకున్న బహుమతి పరిశీలక సంఘానికి ఒక విన్నపాన్ని అంద చేసేందుకు సెనేట్ 12 మంది సభ్యులతో ఒక ఉప సంఘాన్ని ఎన్నుకున్నది. డా. ఆర్కేంద్రరావు, శ్రీయుతులు వి. పి. రామచారి ఎన్. నరోత్తమరెడ్డి (పార్లమెంటు సభ్యులు) పి. సుదర్శన్, ఎ. సీతారామిరెడ్డి, ఆర్. సర్వనారాయణ, డా. జి. ఎస్. మేహ్రోత్రా (పార్లమెంటు సభ్యుడు) ప్రొఫెసర్ జి. సి. వి. సుబ్బారావు, పి. వి.రాజగోపాల్, మధుసూదన్, డా. మున్షీ, శ్రీమతి శ్రీదేవి ఈ ఉపసంఘం సభ్యులు. (వీరిలో ఒకరు నామినేట్ చేయబడినవారు.)

సవరణ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు విశ్వవిద్యాలయం అధికారులతో సంప్రదించకుండా రాష్ట్రప్రభుత్వం అనుసరించిన నైపరీత్యాన్ని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. డి. ఎస్. రెడ్డి, శ్రీ నరోత్తమరెడ్డి, పలువురు ఇతర సభ్యులు తీవ్ర నిరసన తెల్పారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యవల్ల, విశ్వవిద్యాలయం అధికారులకు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం లేకుండా పోయిందని, సవరణ బిల్లు పనులు నైపరీత్యవిశ్వవిద్యాలయానికి ప్రభుత్వం అందించేయ లేదని డా. రెడ్డి అన్నారు. ఈ బిల్లు ప్రధానం విశ్వవిద్యాలయాల స్వయం పరిపాలనాధికారం పైన, దాని కార్యకలాపాల పైన ఉంటుంది కాబట్టి, ప్రభుత్వం అనుసరించిన పద్ధతిసమంగా లేదని చెప్పారు.

సవరణ బిల్లు ముఖ్యమైన మార్పులు తెస్తుంది కాబట్టి తనకు తానైనా ఈ విషయాన్ని సెనేట్ దృష్టికి తీసుకు వస్తున్నామని, బిల్లుగోని నిబంధనలతో ఉస్మానియా విశ్వవిద్యాలయం పోవాదా కూడా ముడిపడి ఉన్నదని డా. రెడ్డి తెలియజేశారు.

విశ్వవిద్యాలయం అత్యున్నత విద్యాపీఠపనీ దాని గొప్పదనం అధ్యాపకవర్గం ప్రతిభపై ఆధారపడి ఉంటుందని, అధ్యాపకవర్గం ప్రతిష్ఠను నిలబెడించడం సెనేట్ విద్యాక్షేత్రధర్మమని ఉపాధ్యక్షులు అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలోని అత్యున్నతమైన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఇటీవల సంపన్న రాలో పేరు సంపాదించిందని, ఈ శ్రేష్ఠత అధ్యాపకవర్గానికే దక్కుతుందనీ తెల్పారు.

విశ్వవిద్యాలయాల కార్యకలాపాలకు, ఉపాధ్యక్షుని నియామకం, తొలగింపులకు తదితర విషయాలకు సంబంధించి సవరణ బిల్లులో గల కొన్ని క్లాజులను శ్రద్ధగా పరిశీలించవలసిందని డా. రెడ్డి సెనేట్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నూకల నరోత్తమ రెడ్డి ప్రసంగిస్తూ, సవరణ బిల్లును తానన సభలో పూడ విడిగా ప్రవేశపెట్టవలసిందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానిలోని వివిధ అంశాలపై తానన సభలోనూ, వెలుపలకూడా తీవ్ర ప్రతిఘటన వ్యక్తమైందనీ ఈ ప్రతిఘటన పట్టం విశ్వవిద్యాలయాల విద్యాసంఘం సిఫార్సులు ప్రచురించబడే వరకూ వేచి ఉండవలసిందని కూడా శ్రీ నరోత్తమరెడ్డి చెప్పారు.

శ్రీయుతులు సి. రామనాథం, పి. వి. రాజగోపాల్, మధుసూదన్, ఆర్. సత్యనారాయణ, ఎ. సీతారామిరెడ్డి, వి. పి. రామచారి జి. సి. వి. సుబ్బారావు, డా. ఎస్. వి. సుబ్బారావు, డా. ఆర్కేంద్రరావు, డా. మున్షీ కూడా చర్చలో పాల్గొన్నారు. సవరణ బిల్లును హడావిడిగా తీసుకు రావడం జరిగిందనీ, దీనివల్ల విశ్వవిద్యాలయం కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుందనీ వారు అన్నారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని నియామకం, తొలగింపులకు సంబంధించి సవరణ బిల్లులో కలిగి ఉన్న నిబంధనలకు వారు ఆక్షేపణలు తెల్పారు.

శ్రీ రామచారి మాట్లాడుతూ, సవరణ బిల్లులోని కొన్ని నిబంధనలను మినహాయింపు చేయించేందుకు తానన పరిషత్తులోని ప్రతిపక్షం వారు శాయశక్తులా ప్రయత్నించారనీ, అయితే వారు చేసిన సూచనలను ఆమోదించే ధోరణిలో ప్రభుత్వంలేదనీ చెప్పారు. ఉపసంఘం పరిశీలక సంఘం కార్యకలాపాలను కూడా ఆయన ప్రస్తావించారు.

అంతకు ముందు ప్రొఫెసర్ రాజగోపాల్ ప్రసంగిస్తూ, డా. డి. ఎస్. రెడ్డి విశ్వవిద్యాలయాల నిరాళం సంఘం సభ్యుడు గానూ, జవహర్‌లాల్‌నెహ్రూ స్మారకవిద్యార్థి చేతనాల మంజూరుకు అభ్యర్థులను ఎన్నిక చేసే సంఘం సభ్యుడుగాను నియుక్తులైనందుకు అయనను అభినందించారు.

డా. రెడ్డి ఈ అభినందనలకు కృతజ్ఞత తెలుపుతూ, ఉస్మానియా వైద్యకళాశాలలోని మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రధానాధ్యక్షుడు డా. పి. జె. నాయక్ భారత వైద్య మండలిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతినిధిగాను, భారత దంతవైద్యసంఘం సభ్యుడుగాను ఎన్నికయ్యారని తెలియజేశారు.

* * క్రీడారంగం * *

డి. సి. ఎం. ఫుట్‌బాల్ పోటీ

ఆంధ్ర పోలీసు జట్టు ఘనవిజయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: ఇక్కడ జరుగుతున్న డి.సి.ఎం. ఫుట్‌బాల్ పోటీలో (ఢిల్లీ క్లాత్ మిల్స్ ఫుట్‌బాల్ ట్రాఫీ) సెమీఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు రెండు గోలులుచేసి హైదరాబాద్ సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టును వోడించింది. సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టు ఒక్క గోలుకూడా చేయలేదు. ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టులో ఇన్‌సైడ్ లెఫ్ట్ జుల్కిఫర్ ఈ రెండు గోలులు కొట్టాడు.

ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్‌హుస్సేన్ ఆట అనంతరము బహుమతి ప్రదానంచేశారు.

క్రికెట్

దక్షిణ మండలం జట్టుచే ఆరు వికెట్లకు 362 పరుగులు

పటౌడీచే సెంచరీ

